వెటర్నరీలో వెక్కిరిస్తోన్న ఖాళీలు

- జిల్లావ్యాప్తంగా 9 ఎల్ఎస్ఏ పోస్టులు ఖాళీ
- నస్రుల్లాబాద్‌లోనే నాలుగు
- అసిస్టెంట్లతో సర్దుతున్న వైనం


పశువైద్యశాలలో పెచ్చులూడుతున్న గోడలు


శిథిలావస్థలో నస్రుల్లాబాద్ పశువైద్య శాల భవనం

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : పశువైద్య శాఖలో ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. దీంతో మూగజీవాలకు సరైన సమయంలో వైద్యం అందడం లేదు. జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాల్లో మొత్తం 26 ఖాళీలు ఉన్నాయి. అందులో లీవ్‌స్టాక్ అసిస్టెంట్ (ఎల్ ఎస్ ఏ) పోస్టులు 9 ఖాళీలు ఉండగా ఒక్క నస్రుల్లాబాద్ మండలంలో 5 పశువైద్య ఉప కేంద్రాల్లోనే నాలుగు ఖాళీలుండడం గమనార్హం. కేవలం అసిస్టెంట్లతోనే కాలం వెల్లదీస్తున్నారు. ఈమధ్య కాలంలో ప్రభుత్వం వీఆర్ఏను వివిధ శాఖల్లో నియమించ డంతో పశువైద్య శాఖలోనూ ఉన్నారు. ఎటువంటి అవగాహన లేక కేవలం రైతులు వెళ్లి అడిగిన మందులు ఇవ్వడంమే వారి పనిగా మారింది. అందులో భాగంగా నస్రుల్లాబాద్ మండలంలో బొమ్మన్‌దేవ్‌పల్లి, నాచుపల్లి, మిర్జాపూర్, నస్రుల్లాబాద్‌లో సిబ్బంది కొరత ఉండగా అసిస్టెంట్లే డాక్టర్ విధులు నిర్వర్తిస్తున్నారు. దీనితో దుర్కిలో ఉన్న ఎల్ఎస్ఏలే నాలుగు గ్రామాల పరిధిలో ఉన్న పశువులకు దిక్క య్యారు.

జిల్లాలో పశువుల వివరాలు	
పశువైద్యశాలలు	53
తెల్ల పశువులు	59,588
గేదెలు	83,430
గొర్రెలు	5,73,700
మేకలు	1,67,823

శిథిలావస్థలో పశువైద్య కేంద్రాలు

పశువైద్యశాఖలో ఖాళీలే కాదు..వైద్య శాలలు కూడా శిథిలావస్థకు చేరాయి. పశుసంపద వృద్ధి చెందాలంటూ ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పశుపోషణకు ఎలాంటి ఆధారం లేకుండా పోయింది. నస్రుల్లాబాద్ మండలంలోని వైద్యశాఖ కార్యాలయం దీనికి నిదర్శనం. ఓవైపు వైద్యుల లేక ఇబ్బందుల్లో ఉంటే మందులు ఉంచే గదులు పెచ్చులూడి.. గోడలు కూలి డంపు యార్డ్‌ను తలపిస్తోంది. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని సిబ్బంది భయపడుతున్నారు.

వైద్యులు లేక ఇబ్బందులు



నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో డాక్టర్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతే కాకుండా మందులు అందుచడం కోసం అసిస్టెంటు ఉన్నా మందులు నిల్వ చేసే పశు వైద్యశాల శిథిలావస్థలోకి మారింది. ఉన్నతాధికారులు స్పందించి పశువైద్య శాల నూతన భవనం ఏర్పాటు చేయాలి.

– నర్సింలు గౌడ్, నస్రుల్లాబాద్ రైతు

మొక్కలు నాటి సంరక్షించాలి


మొక్కలు నాటుతున్న ఆర్డీవో రమేశ్ రాథోడ్

ఎల్లారెడ్డిరూరల్/సదాశివనగర్/బీబీపేట/ఎల్లారెడ్డి/బాన్సువాడరూరల్/నస్రుల్లాబాద్/భిక్కనూరు/రాజంపేట : ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం అధికారులు స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వెల్లుట్లపేట, బ్రాహ్మణపల్లి గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించారు. బీబీపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కొనసాగుతున్నాయి. గురువారం ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్లను ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్ సందర్శించారు. సదాశివనగర్‌లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో సురేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని 6వ, 2వ, వార్డులలో అధికారులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలమణి, మహేశ్వరి, అధికారులు తదితరులున్నారు. బాన్సువాడ రూరల్‌లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని ఆర్డీవో రమేశ్ రాథోడ్ పేర్కొన్నారు. నస్రుల్లాబాద్ మండలంలోని రాముల గుట్ట తండాలో ప్రజలకు స్పెషలాఫీసర్ దయానంద్ సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలని ప్రత్యేకాధికారి దయానంద్ పేర్కొన్నారు. భిక్కనూరు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో చెత్తచెదారాన్ని తొలగించడంతో పాటు మురికి కాలువలను శుభ్రం చేశారు. రాజంపేట మండల కేంద్రంలోని పశువైద్యశాఖ సబ్‌సెంటర్లో యాంటీరేబీస్ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువైద్యాధికారి అనిల్‌రెడ్డి టీకాలు వేయించారు. నిజాంసాగర్‌లోని సావర్‌గావ్‌లో జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ ఫీవర్ సర్వేలో పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

జుక్కల్ ఎస్సైగా భువనేశ్వర్‌రావు



నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా భువనేశ్వర్‌రావు గురవారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా బేగంపేట పోలీస్ స్టేషన్ నుంచి జుక్కల్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై సత్యనారాయణ మెదక్ జిల్లా హవేళి ఘనపూర్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

కాసుల బాల్‌రాజ్‌కు సన్మానం



బాన్సువాడ : రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌కు గురువారం బాన్సువాడలో జిల్లా మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా మెడికల్ అసోసేషన్ అధ్యక్షులు వెంకట్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు పవన్, వెంకటరమణ, మురళీధర్ ఉన్నారు.

క్లుప్తంగా

అందుబాటులో పోస్టల్ పథకాలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ప్రజలకు పోస్టల్ పథకాలను అందుబాటులో ఉన్నాయని నిజామాబాద్ సౌత్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుస్మిత బెనర్జీ అన్నారు. గురువారం మండలంలోని పద్మాజీవాడి పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పొదుపు పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుకన్య సమృద్ధి యోజన రికవరింగ్ డిపాజిట్లు గ్రామీణ తపాల బీమా, పోస్టల్ బీమా బీపీఏపీ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ మడిపెద్ది ఆనంద్, ఎల్లాగౌడ్, బ్రాంచ్ మేనేజర్ రాజేందర్, పోస్టల్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదవాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : విద్యార్థులు పాఠాలు శ్రద్ధగా వినేలా టీచర్లు చర్యలు తీసుకోవాలని మండల నోడల్ ఆఫీసర్ రమేశ్ అన్నారు. గురువారం తాడ్వాయి మండలంలోని సంతాయిపేట్‌లో ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. అకడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, కాంప్లెక్స్ హెచ్ఎం కల్యాణి, పాఠశాల హెచ్ఎం తదితరులున్నారు.

అన్నారం వీహెచ్‌పీ కమిటీ ఎన్నిక



రామారెడ్డి : వీహెచ్‌పీ రామారెడ్డి ప్రఖండలో అన్నారం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీహెచ్‌పీ అన్నారం గ్రామ అధ్యక్షుడిగా పిప్పరి నరేశ్, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి సురేష్, సహా కార్యదర్శి చిన్నలక్ష్మి గంగాధర్, కోశాధికారిగా జక్కుల రమేశ్, సత్సంగ్ ప్రముఖ్ గోనె కృష్ణ,గోరక్ష ప్రముఖ్ గోపాల్ రెడ్డిను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ కామారెడ్డి జిల్లా సహా కార్యదర్శి ధరి, రామారెడ్డి ప్రఖండ అధ్యక్షులు రమేశ్ రెడ్డి తదితరలున్నారు.

బోర్లం గురుకుల పాఠశాల పరిశీలన



బాన్సువాడ రూరల్ : మండలంలోని బోర్లం క్యాంప్‌లో తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలను గురువారం బాన్సువాడ మండల బీజేపీ నాయకుల బృందం సందర్శించింది. పాఠశాలలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, విద్యార్థులు ఇబ్బంది పడ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, ప్రసాద్, కోనాల గంగారెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

రోడ్డు మరమ్మతులు



బిచ్కుంద(జుక్కల్) : బిచ్కుంద బాన్సువాడ రోడ్డుపై గుంతలను మంగళవారం అధికారులు పూడ్చి మరమ్మతులు చేపట్టారు. పుల్కల్ గ్రామం వద్ద ప్రమాదకరంగా గుంతలు ఏర్పడడంతో సమస్యను ప్రజలు ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. బిచ్కుంద వరకు ఏర్పడి గుంతలను పూడ్చి రోడ్డు చదును చేస్తున్నామని అధికారులు తెలిపారు.

రక్తదాన శిబిరం విజయవంతం



భిక్కనూరు : మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఆర్బీఏ జిల్లా ప్రతినిధి గంగ్ల రవీందర్ ఆధ్వర్యంలో 26 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం విశిష్టత ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకుల చల్ల లక్ష్మన్, సాయి నిఖిల్, నంద సాయికుమార్, గజ్జి వేణు, రమేష్ రాజు, శ్రీకాంత్ ఉన్నారు.

విద్యార్థులు ఆవేశాలకు లోనుకావొద్దు


మాట్లాడుతున్న వైద్యుడు రమణ

బిచ్కుంద(జుక్కల్) : విద్యార్థులు క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని చిన్న సమస్యలకు ఆత్మహత్యలు చేసుకొని తల్లిదండ్రులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ రమణ అన్నారు. మంగళవారం జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానసిన ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ మాట్లాడుతూ పరీక్షలో ఫెయిల్ అయ్యామని కుంగిపోకుండా కష్టపడి చదవాలన్నారు. ఫోన్లకు బానిస కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహుల్, వైద్య సిబ్బంది మారుతి, సుధాకర్ తదితరులున్నారు.

మానసికంగా దృఢంగా ఉండాలి

మద్నూర్(జుక్కల్) : విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని మానసిక వైద్యుడు రమణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రాంసుఖ్ బాల్ ముకుంద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మానసిక వైద్యుడు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్యం పనులు



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని ముస్తాపూర్, పొల్కంపేట, లింగంపేటతో పాటు పలు గ్రామాల్లోని వీధుల్లో గురువారం పారిశుధ్యం పనులు మండల ప్రత్యేకాధికారి రాజు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరి, శ్రవణ్‌కుమార్, ఆయా గ్రామాల కార్యదర్శులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులను సస్పెండ్ చేయాలి



కామారెడ్డి క్రైం : జనగామలో న్యాయవాద దంపతులపై జరిగిన దాడిని నిరసిస్తు జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు గురువారం రెండవరోజు విధులు బహిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్‌లో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడారు. న్యాయవాదులపై తరచుగా పోలీసులు దాడిచేసిన ఘటనలు వెలుగుచూస్తున్నాయన్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు చింతల గోపి, జగన్నాథం, శంకర్‌రెడ్డి, ప్రతినిధులు వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ : జనగామలో న్యాయవాది దంపతులపై పోలీసులు అనుచిత వ్యాఖ్యాల చేయడాన్ని నిరసిస్తూ గురువారం బాన్సువాడ కోర్టులో బార్ అసోసేషన్ అధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు.

కుక్కలకు యాంటీరేబిస్ వ్యాక్సినేషన్



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలకేంద్రంలోని పశు వైద్యశాలలో గురువారం జిల్లాపశుసంవర్ధకశాఖ అధికారి రాజేశ్వర్ ఆధ్వర్యంలో యాంటీరేబిస్ వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 14 కుక్కలకు టీకాలను వేశారు. గ్రామాల్లోని ప్రతిఒక్కరూ వారి పెంపుడుకుక్కలకు యాంటీరేబీస్ టీకాలను వేయించాలన్నారు. ఆస్పత్రి ఆవరణలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండల పశువైద్యాధికారి రవికుమార్, సిబ్బంది విజయ, జయరాజ్ తదితరులున్నారు.

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్



భిక్కనూరు : మండల కేంద్రంలో ఓంశాంతి బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షబంధన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రజలకు వ్యాపారులకు అధికారులకు ప్రజాప్రతినిధులకు బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. మిఠాయిలు తినిపించారు. రక్షబంధన్ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు లలిత, కవిత, ఓంశాంతి ప్రతినిధులు, రాజమౌళి, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

చిన్న మొత్తాల పొదుపుపై అవగాహన

లింగంపేట : తపాలా శాఖ ప్రవేశపెట్టిన చిన్న మొత్తాలు, సేవింగ్స్ ఖాతాలు, భీమా పథకాల గురించి తపాలా ఇన్‌స్పెక్టర్ సుజిత్‌కుమార్ ప్రజలకు అవగాహన కల్పించారు. పొల్కంపేటలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి తపాలా శాఖ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఎంవో మెహబూబ్‌రెడ్డి, ఎస్పీఎం సాయిచరణ్, కార్యదర్శి అశ్వక్ తదితరులున్నారు.

నేడు గర్గుల్‌లో సొసైటీ మడిగెలు వేలం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి వ్యవసాయ సహకార పరపతి సంఘానికి సంబంధించి గర్గుల్‌లోని ఐదు మడిగెలను నెలకు కనీసం రూ. 3 వేలకు అద్దెకు ఇవ్వడానికి ఐదేళ్ల కాలానికి ఈనెల 9న శుక్రవారం ఉదయం 10 గంటలకు వేలం పాట నిర్వహిస్తామని సీఈవో మోహన్‌రావు తెలిపారు. గర్గుల్‌లో వేలంలో పాల్గొనేవారు రూ. 10 వే ల డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

గిరిజన మోర్చా అధ్యక్షుడిగా రాందాస్



లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండల బీజేపీ గిరిజన మోర్చా నూతన అధ్యక్షుడిగా సునావత్ రాందాస్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేపీ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు నవీన్‌నాయక్ తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రవినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్‌నాయక్, నరేష్‌నాయక్ ఉన్నారు.

స్నేహితుడికి ఆర్థికసాయం

భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2007–2008 పదోతరగతి పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడికి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన ఉస్కంటి చిన్నబాబు ఆర్థికి పరిస్థితి బాగా లేకపోవడం, ఆయన తండ్రి, భార్య ఇటీవల మృతిచెందడంతో స్నేహితులు రూ. 18వేలు అందజేశారు.

రాజన్న సేవలో ఎమ్మెల్యే



వేములవాడ: కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి గురువారం కుటుంబ సభ్యులతో కలసి రాజన్నను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించారు. అర్చకులు వేదోక్త ఆశీర్వచనం, పర్యవేక్షకులు తిరుపతిరావు ప్రసాదాలు అందించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

లింగంపేట(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ ప్రభుత్వం జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనేఅమలు చేయాలని కార్మికుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ జీపీ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు కావస్తున్నా కార్మికులను పట్టించుకోవట్లేదన్నారు. ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆజాం, ఉపాధ్యక్షుడు నర్సింలు, సాయిలు, గంగమణి, తదితరులు పాల్గొన్నారు.

భూచక్రం గడ్డకు భలే గిరాకీ



భిక్కనూరు : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో భూచక్రం గడ్డను గురువారం విక్రయించారు. ప్రజలు పోటీలు పడి ఈ గడ్డను కొనుగోలు చేశారు. మూత్రపిండ వ్యాధుల నివారణకు, మూత్రపిండాల్లో ఉన్న రాళ్లు కరిగిపోవడానికి, ఆయాసం, మైగ్రేయిన్ వంటి వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుందని శ్రీశైలం నుంచి గడ్డను తీసుకొచ్చిన కోయదొరలు పేర్కొన్నారు. రూ. 10కు ఒక ముక్క చొప్పున విక్రయించారు.

మీటర్ల సౌకర్యం కల్పించాలి



భిక్కనూరు : మండలంలోని జంగంపల్లి మల్లు స్వరాజ్యం కాలనీలో రెండు ఏళ్లుగా నివాసం ఉంటున్న ప్రజలకు విద్యుత్ మీటర్లు నీటి సౌకర్యంతో పాటు కాలనీలో రోడ్లు మురికికాలువలను నిర్మింపజేయాలని పంచాయత్‌రాజ్ శాఖ మంత్రి సీతక్కకు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింలు గురువారం వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌కు వెళ్లి మంత్రి సీతక్కను కల్సి సమస్యల గురించి వివరించినట్లు నర్సింలు తెలిపారు.

మార్కెట్‌కు పంచమి సందడి



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని మార్కెట్‌కు నాగపంచమి సందర్భంగా సందడి వాతావరణం నెలకొంది. రెండు రోజుల నుంచి డ్రెసెస్, లెడీస్ ఎంపోరియం, బ్యాంగిల్ స్టోర్ దుకాణాల్లో కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి. మహిళలు దుస్తులు, గాజులు కొనుగోలు చేస్తుండడంతో సందడి నెలకొంది.

జీపీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి



బీబీపేట : జీపీ కార్మికులను అందరినీ పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ జీపీ కార్మికులు గురువారం నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు రాజయ్య, మల్లేషం, రవి తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణ హర్షించదగ్గ విషయం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ఎస్సీ వర్గీకరణ హర్షించదగ్గ విషయమని అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు మాజీ ఉప సర్పంచ్ మర్కంటి దాకయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణమాదిగ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు రవి, రమేశ్, సంతోష్, సాయిలు తదితరులున్నారు.

సంక్షిప్తం

వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

లింగంపేట(ఎల్లారెడ్డి): జిల్లాలోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ సూచించారు. గురువారం ఆయన లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో డెంగీ, విష జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న దృష్ట్యా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి గ్రామాల్లో జ్వర సర్వే, లార్వా సర్వే చేపట్టాలని సూచించారు. జ్వరబాధితుల రక్తనమూనాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి హిమబిందు, హెచ్ఈవో చలపతి, సూపర్‌వైజర్ ఫరీదాబేగం, యాదగిరి, చంద్రకళ, రాజమణి, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించాలి

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మోతె ప్రాథమిక, ఉన్నత పాఠశాలను గురువారం మండల విద్యాధికారి రామస్వామి విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి ప్రగతిని పరిశీలించారు. హెచ్ఎం వాణి, కృష్ణప్రసాద్, సీఆర్పీ సంజీవ్‌కుమార్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

ఎంపీ సురేశ్ షెట్కార్ బర్త్‌డే



లింగంపేట(ఎల్లారెడ్డి): జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ బర్త్‌డేను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు నానాగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నారాగౌడ్, ఫతియోద్దిన్, విఠల్, ఎల్లమయ్య, ఇబ్రాహిం, లింగం, రాజు, పాష, శ్రీనివాస్, భాస్కర్‌గౌడ్, రఫిఖ్, రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలో గురువారం ఎంపీ సురేష్ షెట్కార్ బర్త్‌డేను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షు డు సాయిలు కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. మా జీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ తదితరులున్నారు.

కోర్టు పేషీలకు హాజరుకాని నిందితుడికి రిమాండ్

ఎల్లారెడ్డి : కోర్టు పేషీలకు హాజరు కాని నిందితుడిని పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మహేష్ గురువారం తెలిపారు. 2018లో శంకరయ్య మృతికి కారణమైన నిందితుడు గుంజి వెంకటేశ్‌ను పట్టుకుని గతంలో పోలీసులు రిమాండ్ చేశారని, బెయిల్‌పై బయటకు వచ్చిన వెంకటేష్ కామారెడ్డిలో కోర్టు పేషీలకు హాజరు కాకపోవడంతో కోర్టు తీర్పు మేరకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

లింగంపేట(ఎల్లారెడ్డి) : పొలానికి కరెంటు వైరు అమర్చి తన అజాగ్రత్త కారణంగా మరొక వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తికి ఐదేళ్ల జైలుశిక్ష రూ. 15 వేలు జరిమానా విధించినట్లు ఎస్సై సింధు శర్మ వెల్లడించారు. లింగంపేట మండలం మెంగారం గ్రామానికి చెందిన తలారి సాయిలు తన పంట చేనులో పొలానికి కరెంటు వైరు అమర్చి చౌల దత్తు అనే వ్యక్తి మరణానికి కారణమైనందున లింగంపేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారించిన కోర్టు నిందితుడికి జైలు శిక్ష , జరిమానా విధించింది.